**కథ**

# ఎవరు దోషులు?

**"నేనెక్కడున్నాను?" మెల్లిగా కళ్ళు తెరిచిన నేను అస్పష్టంగా గొణిగాను.**

**అమ్మా, నాన్నా..నా ఫ్రెండ్స్ శశిరేఖ, దివ్య, మాధురి- అందరూ నా చుట్టూ చేరి ఆత్రంగా నావంకే చూస్తున్నారు.**

జరిగినదంతా లీలగా గుర్తుకొస్తోంది. ''అమ్మా పద్మిని..పద్మా..ఏది'' నా గొంతు భయంతో వణికిపోతోంది.

''పద్మాకేం కాలేదు భయపడకు'' నా అరచేతిని తన రెండు చేతుల మధ్యా నొక్కి ధైర్యం చెబుతున్నట్టుగా అన్నది దివ్య.

అమ్మ నా తల నిమురుతూ కన్నీరు పెట్టుకుంటోంది.

''ఎంత ప్రమాదం తప్పింది దీపూ..దేవుడు మన పక్షాన ఉండబట్టి సరిపోయింది, లేకపోతే ఈపాటికి..ఒద్దు..ఒద్దు'' ఆ ఊహే భరించలేనట్టు బాధగా చూశారు నాన్న నా వంక.

ఈ పోటీ చదువుల పరుగు పందెంలో తాబేలు నడక నడుస్తున్న నా కోసం..అమ్మా, నాన్నా నిర్దేశించిన గమ్యాన్ని చేరుకోలేకపోయిన నాకోసం..అమ్మా, నాన్నా అలా బాధపడడం నాకు ఆశ్చర్యంగానే ఉంది.

''షి ఈజ్ ఒ.కె. ఆమెను ఇంటికి తీసుకెళ్ళచ్చు'' డాక్టరు నన్ను పరీక్షించి చెప్పాడు.

నాకు నా ఫ్రెండు పద్మాని చూడాలని ఉంది. దానికి నేను చేసిన ద్రోహం తలచుకుంటుంటే గిల్టీగా ఉంది. అప్రయత్నంగా నా మనసు గతంలోకి జారిపోయింది.

★ ★ ★

''అమ్మా ఇవాళ పద్మిని వేసుకున్న డ్రెస్సు ఎంత బాగుందో..నాకూ అలాటిది కొనివ్వవా'' అడిగాను.

ఫస్టుక్లాసు తెచ్చుకుంటే నేనడిగింది కొనిస్తానంది అమ్మ.

''ఆ..మన మొహానికి అదే తక్కువ. ఇంకాపోటి మార్కులకీ డ్రెస్సు కొనాలిట డ్రెస్సు. అడగడానికి సిగ్గులేదూ..'' విసురుగా అన్నది అమ్మ.

అమ్మ అకారణ కోపానికి కారణమేమిటో అర్థం కాలేదు నాకు. అమ్మ కోరుకున్నట్టే ఫస్టు క్లాసులో పాసయ్యాను నేను.

''అదేంటమ్మా క్లాసు తెచ్చుకుంటే నేనడిగింది కొంటానన్నావుగా'' అన్నాను.

''అన్నానే..అన్నాను. కానీ నీ ఫ్రెండు పద్మినికి నైన్టీ పర్సెంట్ వచ్చిందట. మరి నీకు సెవెంటీ పర్సెంటేగా. చదువైనా పనైనా మనసుపెట్టి చెయ్యాలిగానీ నేనిచ్చే గిఫ్ట్ కోసం ఆశపడి చదవడం కాదు.''

''మీ యిద్దరిదీ ఒకే కాలేజి. చదివే కోర్సూ, చెప్పే లెక్చరర్స్ కూడా ఒకటే. అయినా అది సబ్జెక్టు అర్థం చేసుకుని చదివినట్టు నువ్వెందుకు చదవలేకపోతున్నావు? ఆ పద్మినీ వాళ్ళమ్మ ముందర తలెత్తుకుని ఎలా తిరగాలో ఏమిటో..ఆవిడ ముందు నా పరువు తీసేస్తున్నావు కదే, ఛ..ఛ..నువ్వీ జన్మకు బాగుపడవు'' అనాల్సినవన్నీ అంటోంది అమ్మ. నేను ఎంత బాధపడతానోనన్న ఆలోచన కూడా లేదు తనకి.

''నేను కూడా కష్టపడి చదివాకదమ్మా'' కళ్ళ నీళ్ళు తిరుగుతుంటే అన్నాను.

''బండగా చదవడం కాదు. చదివింది బుర్రకెక్కించుకునే తెలివితేటలుండాలి. ఎంతయినా పద్మిని తెలివిగలది. అలాంటి కూతురు ఉండడం కూడా అదృష్టమే. మాకూ ఉన్నావ్ ఒట్టి జడపదార్థం'' అమ్మ నుదురుకొట్టుకుంటూ అంది.

నిజమేనమ్మా నాలాటి కూతుర్ని కనడం మీ దురదృష్టమో.. మీలాటి తల్లిదండ్రులుండడం నా దురదృష్టమో. ప్రతిదానికీ ఆ పద్మినితో పోల్చి నన్ను కించపరుస్తుంది. ఓ చెట్టుకి కాసిన కాయలన్నీ ఒకేలా ఉండవు. పుట్టిన మనుషులందరూ ఒకేలా ఉంటారా? ఒకే తల్లికి పుట్టిన పిల్లల్లోనే సారూప్యతకన్నా వైరుధ్యాలే ఎక్కువగా ఉంటాయి. సృష్టిలోనే ఇన్ని హెచ్చుతగ్గులున్నప్పుడు నువ్వు ఇంకెవరిలాగానో ఎందుకు లేవు అంటే నేనేం చెప్తాను? అందరినీ ఒకేలా, ఒకే తెలివితేటలతో పుట్టించని దేవుడినడగాలి ఆ ప్రశ్న.

అమ్మ మాటలకి కొత్త డ్రెస్సు కొనుక్కోవాలనే కోరిక చచ్చిపోయింది నాకు. పద్మిని చదువులోనూ, అందంలోనూ, చలాకీతనంలోనూ అన్నిటా నాకన్నా ఎక్కువే. మేమిద్దరం రోడ్డు మీద నడుస్తుంటే అందరూ దానివంకే చూస్తారు. మా ఫ్రెండ్సందరూ దానిమాటకే విలువనిస్తారు. అయినా అదంటే నాకెపుడూ అసూయ లేదు! పైగా అటువంటి గొప్ప స్నేహితురాలు నాకున్నందుకు గర్వపడతాను. కానీ అమ్మా, నాన్నా ఎప్పుడూ నన్ను దాంతో పోల్చి నన్ను కించపరుస్తుంటే మాత్రం నాకు దానిమీద జెలసీ కలుగుతోంది. అది అసలు నా ఫ్రెండు కాకపోయినా బాగుండుననిపిస్తోంది. నిస్త్రాణగా మంచం మీద వాలిపోయాను.

''దీపూ..దీపూ..'' వీధిలోంచి పద్మినిగొంతు వినిపిస్తోంది. అలాగే పడుకున్నా కదలకుండా.

''రా..రా..పద్మినీ..కంగ్రాట్స్..తొంభయ్ పర్సెంట్ వచ్చిందటగా..ఎంసెట్ కోచింగ్‌లో చేరలేదా ఇంకా'' అమ్మ గుక్కతిప్పుకోకుండా మాట్లాడేస్తోంది.

''దీపూ లేదా ఆంటీ..'' పద్మిని గొంతు వినిపిస్తోంది. ఇంక తప్పదు నాకు. పద్మిని ముందు కూడా నాకు ఇపుడు అక్షింతలు తప్పవు. ముభావంగా వచ్చి కూర్చున్నాను.

''హాయ్ దీపూ ఏంటే అలా ఉన్నావ్. మంచి పిక్చరొచ్చింది. వెడదాం పద'' అంది పద్మిని.

ఈ ఇంటి వాతావరణం నుంచి, అమ్మ నుండి, నాన్న నుండి దూరంగా కాసేపు గడపాలనుంది నాకు. కానీ నేను సమాధానం చెప్పే లోపలే అమ్మ అందుకుంది. ''అదివ్వాళ రాదులేమ్మా పొద్దున్నించి తలనొప్పని ఒకటే గొడవ'' అమ్మ నన్ను సినిమాకెందుకు పంపించనందో తెలుసు నాకు.

''హార్టీ కంగ్రాట్స్ పద్మినీ. ఇపుడే మీ డాడీ కలిశారు బజార్లో. మంచి పర్సెంటేజి తెచ్చుకున్నావ్. ఎంసెట్‌లో మంచి రాంక్ గ్యారంటీ నీకు'' బయటి నుంచి అపుడే ఇంట్లోకొస్తూ అన్నారు నాన్న.

''మామూలు పరీక్షలు వేరు. పోటీ పరీక్షలు వేరు. ఎంసెట్‌లో ర్యాంకంటే అంత ఈజీ కాదంకుల్'' అంది పద్మిని.

''భలే దానివే నీలాంటి ఇంటలిజంట్ స్టూడెంట్ అలా అంటే మా దీపూ గురించి ఏమనుకోవాలి మేము. ఎంతయినా నీకు పట్టుదల ఉందిలే, మా దీపూలా కాదు'' అంది అమ్మ. అందులో పద్మిని మీద ఈర్ష్యతోపాటు నా మీద కోపం కూడా ధ్వనించింది నాకు.

''తనకి కూడా మంచి మార్కులే వచ్చాయి కదాంటీ'' అన్నది పద్మిని.

''ఆ..ఎన్ని ట్యూషన్లు పెడితే ఆమాత్రం వచ్చాయి'' సాగదీసింది అమ్మ.

పద్మిని ఇబ్బందిగా కదిలి మళ్ళీ కలుస్తానంటూ వెళ్ళిపోయింది.

''ఎందుకమ్మా దాని ముందర నన్నట్లా తీసిపా



రేసి

నట్లు మాట్లాడ

తావు? నాకెంత బాధగా ఉ ప్రో

తెలుసా?'' కళ్ళు తడుచుకుంటూ ౦న్నాను నేను.

''బాధపడడం కాదు. రోషం తెచ్చుకోవాలి. నాచేత మాట పడకుండా ఉండా ంటే పద్మినిని మించిపోవాలి. అప్పుడు నిన్ను ప త్తుమాటంటే అడుగు'' ఉరిమినట్టు అన్నది అవ .

''ఇది ఫాస్ట్ కల్చర్ దీపూ. అందరికన్నా ముందుండడమే మన ధ్యేయంగా ండాలి. ఇలా తక్కువ మార్కులతో ఇంకెపుడు మా పరువు తీయకు'' అన్నారు నాన్న.

★ ★ ★

నేనూ, పద్మినీ ఎంసెట్ కో ంగ్ తీసుకుంటున్నాం. నాకు తెలీకుండానే ా లో భయం, టెన్షనూ పెరిగిపోతున్నాయి. ఒకవే నేనీ పరీక్షలో మంచి రాంకు తెచ్చుకోకపోతే ఆ మ్మా, నాన్నల రియాక్షన్ ఎలా ఉంటుందోననే భ ౦ం నన్ను నిలవనీయట్లేదు. రాత్రిళ్ళు టీ సప్లై ేస్తూ అమ్మ నా పక్కనే కూర్చుంటోంది నేను ౕ ంవుతూంటే. అమ్మకి నిద్రొస్తే నాన్న. ఇద్దరూ ంతులు వేసుకొని నా పక్కనే కూర్చుని చదివిస్తు ్నరు. కాసేపు రిలాక్స్ అవుదామన్నా ఊరుకోరు. ఎంత ఎక్కువసేపు చదివితే అన్ని ఎక్కువ మార్కులొస్తాయని వాళ్ళ ఉద్దేశ్యం. చదువూ, పరీక్షలంటేనే జీవన్మరణ సమస్యలుగా అనిపిస్తున్నాయి నాకు. దానిలాగే నేనూ కష్టపడి చదివాను పరీక్షకి. కానీ ఎందుకో మెదడు మొద్దుబారిపోయినట్టు అనిపిస్తోంది. టెన్షను వల్ల జ్ఞాపకశక్తి తగ్గినట్టు అనిపిస్తోంది. ఎంసెట్ పరీక్ష రాశాననిపించాను.

యుద్ధంలో గెలవాలంటే తెగించి పోరాడాలి. అలాగని ఓడినవాడు పోరాడలేదని కాదు. ఒక్కోసారి ఎంత బాగా ప్రయత్నించినా అపజయం తప్పదు. ఆరోజు మా ఎంసెట్ ఫలితాలొచ్చాయి. దానికి అందరూ అనుకున్నట్టు మంచి రాంకే వచ్చింది. డొనేషన్ లేకుండానే ఇంజినీరింగ్‌లో సీటొచ్చింది. నేను ఇంజినీర్ అవ్వాలంటే యాభై వేలు కట్టాలి.

అప్పుడే నాన్న తిట్ల అష్టోత్తరం మొదలుపెట్టారు. నా చదువుకి పెట్టిన పెట్టుబడి అంతా వృధా అయిందని అమ్మ బాధపడింది. వాళ్ళ తిట్లకి నాలో ఆత్మవిశ్వాసం, ఆత్మాభిమానం ఎప్పుడో చచ్చిపోయాయి. అందరిమీదా ఏదో కోపం కసి. నాలో శాడిస్టిక్ మెంటాలిటీ పెరిగిపోతోంది. ముఖ్యంగా పద్మినిని చూస్తే చాలా ఈర్ష్యగా అనిపిస్తోంది. దాని వల్లే నాకిన్ని కష్టాలు.

**ఆదుర్తి బాల**

ఎంత కష్టపడినా ఏదైనా విజయం సాధించినప్పుడే అందరూ గుర్తిస్తారు. దానికి మంచి కాలేజీలో సీటు వచ్చినందుకు అందరికీ స్వీట్లు పంచింది. లేని నవ్వు తెచ్చిపెట్టుకొని అదిచ్చిన స్వీటు తిన్నాను. చేదుగా అనిపించింది.

ఆరోజు మా ఫ్రెండ్సందరూ కలిసి పిక్‌నిక్ వెడదామన్నారు. పద్మిని వచ్చి అమ్మా, నాన్నలకి రిక్వెస్ట్ చేసింది. అందరం కలిసి అమరావతి వెళ్ళాము. దైవదర్శనం అయ్యాక అందరం కలిసి కృష్ణఒడ్డుకి వెళ్ళాము. కృష్ణమ్మ నిండుగా ప్రవహిస్తోంది. పడమటి దిక్కుకి వాలుతున్న సూర్యుని కాంతి నా ఆలోచనల లాగానే ఎర్రగా ఉంది. ఆకాశంలో వంపు తిరిగిన గీతలా ఎగురుతున్న పక్షులు గూళ్ళకు చేరే తొందరలో ఉన్నాయి. ప్రకృతిని పరికిస్తూ పద్మినీ, ఆమె వెనుకే నా ఆలోచనని అమలు చేసే అదను కోసం నేనూ- మా ఫ్రెండ్సందరికీ దూరంగా వచ్చేశాం. ఒడ్డుని ఒరుసుకుంటూ ప్రవహించే కృష్ణమ్మ నల్లత్రాచులా ఉంది. ఒడ్డునే నిల

బడి చూస్తోంది పద్మిని. నేను ఎంతగా ప్రేమించిన పద్మినిమీద అసూయ నాలో భగ్గున మండింది ఆ క్షణం. అది ఉన్నంతకాలం నాకు అవమానాలు తప్పవు. అందుకే దాన్ని లేకుండా చేస్తే.. అది నిలబడిన రాయినుంచి తోసేస్తే చాలు తన పని అయిపోతుంది. కాలుజారి నీళ్ళలో పడిపోయిందని అందర్నీ నమ్మించవచ్చు. సాక్ష్యం చెప్పడానికి అదె లాగూ బతికిరాదు. విపరీతమైన టెన్షన్‌తో తల పగిలిపోతోంది. భయంతో మెదడు మొద్దుబారుతోంది.

ఒక్కక్షణం..ఊపిరి బిగపట్టాను. రెండు చేతులూ చాచి దాన్ని నీళ్ళలో తోసెయ్యడానికి రెండడుగులు ముందుకేశాను.

''అమ్మా..'' అన్న కేక వచ్చింది నా గొంతులోంచి.

''దీపూ..'' పద్మిని అరుపు వినిపించింది. ఆ తరువాత..ఇలా ఇక్కడ హాస్పిటల్‌లో కళ్ళు తెరిచాను.

''దీపూ ఆటో వచ్చింది ఇంటికెడదాం పద'' నాన్న నా చేయి పట్టుకొని నడిపిస్తూ బయటికి తీసుకొచ్చారు.

★ ★ ★

ఇంటికొచ్చాక నాకు పద్మినీని చూడాలని ఉంది. దాన్ని క్షమించమని అడగాలనుంది. కానీ దానికి నా మొహం ఎలా చూపించను? నేను ఇంటికొచ్చిన నాలుగు రోజులకనుకుంటా ఓ కవరొచ్చింది. నా పేరు మీద. నాకెవరు రాస్తారా అని ఆత్రుతగా విప్పి చదవడం మొదలుపెట్టాను. ఆ ఉత్తరం పద్మిని రాసింది.

''దీపూ-

నీ ప్రథమ శత్రువు నేను కాదు. నీలో రగుతున్న ఆత్మన్యూనత. ఆత్మన్యూనతకి మూలకారణం అసూయ. ఎందుకంటే మనం ఎవరినైనా చూసి అసూయ పడ్డామంటే వాళ్ళకన్నా మనం ఓ మెట్టు కిందనున్నట్టు ఒప్పుకున్నట్టే కదా! అసూయ నుంచి బయటపడాలంటే మన శక్తిని పెంచుకోవడం ఒక మార్గం. లేకపోతే మనకింతే ప్రాప్తమని తృప్తిపడడం రెండో మార్గం. కానీ అసూయ ఎప్పుడూ డిస్ట్రక్షన్‌కి కారణం కూడదు. ఒక్క దుర్యోధనుడి అసూయ వల్లే మహాభారత యుద్ధం జరిగింది. నామీద నీకు అసూయ పెరగడానికి బాధ్యత పూర్తిగా నీది కాదు. ఇంట్లో తల్లిదండ్రులు కూడా పిల్లల్ని అర్థం చేసుకోరు. కాస్త బాగా చదివే ఫ్రెండ్ ఉంటే వారితో పోల్చి తమ పిల్లల్ని కించపరుస్తారు. బహుశ పిల్లలు పోటీ స్పిరిట్ అలవాటు చేసుకొని చదవాలని వాళ్ళ ఉద్దేశ్యం కావచ్చు. కానీ పిల్లలు అది స్పోర్టివ్‌గా తీసుకోకుండా ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్ పెంచుకుంటే అది డిప్రెషన్‌కి దారితీస్తుంది. అపుడు పరిణామాలు విపరీతంగా ఉంటాయి. ప్రపంచంలో ఎవరో ఒకరే ఎపుడూ గొప్పవాళ్ళుగా ఉండరు. వాళ్ళను మించిన వాళ్ళు ఇంకొకళ్ళు పుడుతూనే ఉంటారు. ఒకరు జిల్లా ఫస్టొస్తే, ఇంకొకరు స్టేట్ ఫస్టొస్తారు.

స్నేహితురాలిగా నీ బాధని అర్థం చేసుకున్నాను. ఆరోజు కృష్ణ ఒడ్డున ఏకాంతంగా నీ బాధ పంచుకోవాలని ఫ్రెండ్స్ అందరికీ దూరంగా వచ్చాను నేను. కానీ నన్ను నీళ్ళలోకి తోసే ప్రయత్నంలో నీవు కాలుజారి పడిపోతున్నప్పుడు కానీ నీ ఆంతర్యం అర్థం కాలేదు నాకు.

కానీ వ్యక్తులెపుడూ దోషులు కారు. వాళ్ళు అలా మారడానికి కారణమైన వారే అసలైన దోషులు. ఆరోజు నీ చేయందుకోబోయి నేనూ కాలు జారి నీళ్ళలో పడ్డాను. మన అదృష్టం బాగుండి అక్కడివాళ్ళు సమయానికి మనని రక్షించారు.

చివరిగా ఒక మాట. కాకి పిల్ల కాకికి ఎపుడూ ముద్దే. నీ తల్లిదండ్రులు నిన్ను ఎపుడూ ప్రేమిస్తారు. కాకపోతే నిన్ను ఓ గ్రేట్ రాంకర్‌గా చూడాలనే అత్యాశలో అనుచితంగా ప్రవర్తించి ఉండవచ్చు. అంతమాత్రాన వాళ్ళని శత్రువులుగా చూడకు. నిన్ను ఉన్నతంగా చూడాలనే వాళ్ళ తపనని అర్థం చేసుకో. నిన్ను కలుసుకోడానికి త్వరలోనే మీ యింటికొస్తాను. నిన్ను ఎప్పటికీ ప్రేమిస్తాను. ఎందుకంటే నీ మనసేమిటో నాకు తెలుసు..

నీ పద్మిని.''

''దీపూ కాసేపు పడుకోరాదూ నీరసంగా ఉన్నావు'' అమ్మ మాటలతో ఈ లోకంలోకి వచ్చాను.

ఆరోజు ''ఇపుడు యాభైవేలు కట్టి ఆ ఇంజనీరింగ్ కాలేజీలో చేరను నాన్నా.

వచ్చే ఏడాది మీరు కోరుకున్నట్లే మంచి రాంక్ తెచ్చుకొని డొనేషన్ లేకుండా చదువుతా'' అన్నాను నాన్నతో.

''పిచ్చి తల్లీ నీ చదువుకన్నా నువ్వు ముఖ్యం మాకు. మేం నీకు గైడెన్స్ ఇస్తాం అంతే. నీ గమ్యాన్ని నిర్దేశించుకునే స్వేచ్ఛ నీదే'' అన్న నాన్న మాటతో నా మనసు తేలికపడింది.

✪



## బాబూ అభిమాని

**ఈమధ్యే 'సొంతం' సినిమాతో తెలుగు తెరపైకి వచ్చిన 'నమిత'కి చిన్నప్పట్నించీ జనాల్లో తనదైన గుర్తింపు పొందాలనే కోరిక బాగా వుండేది. అందుకనే ఆ రూటులో తన ప్రయత్నాలు చేస్తూ వచ్చి ఈరోజున వెండితెరకెక్కింది. అటు హిందీలో కూడా తన ప్రయత్నాలు చేస్తున్నా ప్రస్తుతం దక్షిణాదిన వస్తున్న అవకాశాల్ని సద్వినియోగం చేసుకుంటానంటోంది. రాబోయే 'జెమిని' చిత్రం నుంచి తన పేరుని 'ఖైరవి'గా మార్చుకుంటున్న నమితకి బాబా అంటే బోల్డంత ఇష్టమట.**